వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 219 శనివారం | 02 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




# కేంద్రం @ ఉదాసీనత

- రాష్ట్రాల మధ్య నీటి తగాదాలు..
- పట్టించుకోని కేంద్రం..
- గోడవాటం పిల్లిలా వ్యవహారం
- ప్రతిసారీ ఎన్నికలయ్యాకే ధరల పెంపు
- సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి



బీజేపీ పాలనలో ధరల పెరుగుదల, పన్నుల వాయింపు తప్ప మోడీ వల్ల కలిగిన లాభమేమీ లేదు.. అదేపనిగా స్వామిభక్తి ప్రదర్శించి డబ్బా కొట్టడం తప్ప.. గ్యాస్, పెట్రోలు ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు, జీఎస్టీ రూపంలో పడుతున్న పన్నులు తదితర సమస్యలపై చర్చించడంలో మాత్రం బీజేపీ శ్రేణులు పూర్తిగా విఫలమయ్యాయి. ప్రతిసారీ ఎన్నికలు అయ్యాక మెల్లగా గ్యాస్, పెట్రో ధరలు కూడా ఇష్టం వచ్చినట్లుగా పెంచుతూ ప్రజలను దొంగదెబ్బతీయడం బీజేపీ అలవాటు చేసుకుంది. ఏ పని చేయకున్నా.. జీఎస్టీ వాతలు, ధరల పెంపులో ఆరితేరింది. సమస్యలను పరిష్కరించకుండా నాన్చివేయడంలోనూ దానిని మించిన పార్టీ మరోటి ఉండదని ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు ఉన్నాయి. దేశంలో ధరలు పెంచాల్సి వచ్చినప్పుడు ఎంత కటువుగా ఉంటున్నారో సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అంతే కటువుగా ఉంటే మంచిది. ముఖ్యంగా రాష్ట్రాల మధ్య ఏర్పడుతున్న నీటి సమస్యలపై కేంద్ర తీరు గోడ మీద పిల్లిలా ఉంది. సమస్యలను సమస్యలుగా చూడడం బీజేపీ అలవాటు చేసుకోని పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.

- వరంగల్ వాయిస్, ప్రతినిధి

వివరాలు 2లో..




8లో

## గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
- ఘనంగా ప్రారంభమైన తపాల ఉద్యోగుల జాతీయ మహాసభలు
- దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు



8లో

## సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



2లో..

## దుద్దిళ్ల శ్రీపాదరావు జీవితం ఆదర్శప్రాయం

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్



2లో..

## ఈసారి భానుడి భగభగలు

ఎండ ప్రచండం తప్పదంటున్న ఐఎండీ



8లో..

## హరిత హోటల్లో అగ్ని ప్రమాదం

- కిచెన్‌లో ఆకస్మాత్తుగా చెలరేగిన మంటలు
- భయభ్రాంతులకు గురైన హోటల్ ఉద్యోగులు

# కేంద్రం @ ఉదాసీనత



**రాష్ట్రాల మధ్య నీటి తగాదాలు..**
**పట్టించుకోని కేంద్రం..**
**గోడవాటం పిల్లిలా వ్యవహారం**
**ప్రతిసారీ ఎన్నికలయ్యాకే ధరల పెంపు**
**సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి**

**వరంగల్ వాయిస్, ప్రతినిధి :** బీజేపీ పాలనలో ధరల పెరుగుదల, పన్నుల వాయింపు తప్ప మోడీ వల్ల కలిగిన లాభమేమీ లేదు.. అదేపనిగా స్వామిభక్తి ప్రదర్శించి డబ్బా కొట్టడం తప్ప.. గ్యాస్, పెట్రోలు ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు, జీఎస్టీ రూపంలో పడుతున్న పన్నులు తదితర సమస్యలపై చర్చించడంలో మాత్రం బీజేపీ శ్రేణులు పూర్తిగా విఫలమయ్యాయి. ప్రతిసారీ ఎన్నికలు అయ్యాక మెల్లగా గ్యాస్, పెట్రో ధరలు కూడా ఇష్టం వచ్చినట్లుగా పెంచుతూ ప్రజలను దొంగదెబ్బతీయడం బీజేపీ అలవాటు చేసుకుంది. ఏ పని చేయకున్నా.. జీఎస్టీ వాతలు, ధరల పెంపులో ఆరితేరింది. సమస్యలను పరిష్కరించకుండా నాన్చివేయడంలోనూ దానిని మించిన పార్టీ మరోటి ఉండదని ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు ఉన్నాయి. దేశంలో ధరలు పెంచాల్సి వచ్చినప్పుడు ఎంత కటువుగా ఉంటున్నారో సమస్యలను పరిష్కరించే విషయంలోనూ




అంతే కటువుగా ఉంటే మంచిది. ముఖ్యంగా రాష్ట్రాల మధ్య ఏర్పడుతున్న నీటి సమస్యలపై కేంద్ర తీరు గోడ మీద పిల్లిలా ఉంది. సమస్యలను సమస్యలుగా చూడడం బీజేపీ అలవాటు చేసుకోని పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.

## ఎదురుదాడే ప్రధాన ఎజెండా..

పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలి. నదీజలాలు ప్రజలకు అందాలి. ఈ విధానం అవలంబించ కుంటే దేశం మరింతగా వెనక్కిపోతుందని గుర్తించాలి. విభజన సమస్యలు, నీటి పంపకాలు, విద్యుత్ సంకెళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ నేతలు అమోఘమైన తెలివి తేటలతో రాజ్యం ఏలుతున్నారు. ఇంతగా దోఖా చేస్తున్న వీరు తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో దూకుడు పెంచారు. మరి వీరు సమస్యలపై మాట్లాడకుండా ఎదురుదాడితో వస్తున్నారు. కేవలం రాష్ట్రాల పాలనపై దుమ్మెత్తి పోయడం ద్వారా అధికారంలోకి రావడమే వీరి ప్రధాన ఎజెండాగా మారింది.

## సమస్యలను పట్టించుకోని తీరు..

పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచడమే కాదు... దేశంలో నీటి సమస్యలను, విద్యుత్ సమస్యలను తీర్చడంలో మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలంమైంది. వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. ఈ ఏడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీనీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని వస్తామని చెప్పిన మోడీ అందులో పూర్తిగా విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు.

## రాష్ట్రాల మధ్య నీటీ తగాదాలు..

ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేధిస్తున్నాయి. దీంతో సాగు, తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినియోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణ పూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు అప్పర్ భద్రకు అనుమతి ఇవ్వడంతో ఇప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్న ఆందోళన వస్తోంది. అప్పర్ భద్రకు నిధులు కూడా కేటాయించారు. ఈ క్రమంలో ఎగువన కృష్ణాకు వరదలు వస్తే తప్ప దిగువన ఉన్న తెలుగు రాష్ట్రాలకు నీరు రాని దుస్థితి ఏర్పడిరది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడిరది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థవంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది.

## నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి..

ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పునఃపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్దాలకు అడ్డుకట్ట వేయాలి. నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని నదుల అనుసంధానానికి పూనుకోవాలి.

## గోడవాటం పిల్లిలా కేంద్రం తీరు..

ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టును కేంద్రం పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపీ కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కలు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట సమస్య మరింత జటిలమయ్యింది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కులెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయాన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. నిజానికి ఈ పంచాయితీలను కేంద్రం తెంచాలి. కానీ కేంద్రం గోడవాటం పిల్లిలాగా వ్యవహరిస్తోంది.

# దుద్దిళ్ల శ్రీపాదరావు జీవితం ఆదర్శప్రాయం

**శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్నో పదవి బాధ్యతలు నిర్వర్తించి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలను అందించిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి డాక్టర్ బండా ప్రకాష్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజలకు అనేక సేవలను అందించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా పనిచేయడం గొప్ప విషయమని, శాసనసభను నడిపించడంలో స్పీకర్ గా శ్రీపాదరావు హుందాగా వ్యవహరించారని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు సర్పంచిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, ఎన్నో పదవి బాధ్యతలను చేపట్టి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. రాజకీయ విలువలను కాపాడిన గొప్ప వ్యక్తి శ్రీపాదరావు అని పేర్కొన్నారు. ఆయన తనయుడైన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజలలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రజలకు గుర్తుండిపోయేలా శ్రీపాదరావు సేవలు చేశారని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, స్పీకర్ గా శ్రీపాదరావు ఆదర్శంగా నిలిచారని ఉన్నారు. వారు అందించిన సేవలు ఆదర్శనీయంగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాకారులు శ్రీపాదరావు అందించిన సేవలను గుర్తు చేస్తూ పాటలు పాడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగారలే, డీఆర్ఓ వైవీ. గణేష్, డీఆర్డీఓ నాగ పద్మజ, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీఎస్ఓ వసంతలక్ష్మి, అగ్రికల్చర్ జేడి రవీందర్ సింగ్, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసారి భానుడి భగభగలు

**ఎండ ప్రచండం తప్పదంటున్న ఐఎండీ**

**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** ఈ ఏడాది 2024లో సూర్యుడు తన విశ్వరూపాన్ని చూపించనున్నాడు. చలికాలంలో వెచ్చదనాన్ని పంచాల్సిన భానుడు భగభగలాడిస్తున్నాడు. ఇందుకు సంకేతంగానే మార్చి చివర్లో రావాల్సిన ఎండలు ఫిబ్రవరి మొదట్లోనే వచ్చేశాయి. దీంతో రాబోయే రోజులు ఎలా గడుస్తాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో ఐఎండీ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ వేసవికాలంలో భానుడు తన ప్రతాపాన్నంతా చూపిస్తాడని పేర్కొంది. ఎల్‌నినో పరిస్థితులు బలహీనపడ్డప్పటికీ అవి ఇంకా చురుగ్గానే ఉన్నాయని, వాటి ప్రభావం మే వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో మార్చి నుంచి మే వరకు పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. వాయువ్య ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశం మొత్తం కఠినమైన వేసవిని ఎదుర్కొనే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. కోస్తా తీర భారతం, ఈశాన్య, పశ్చిమ, మధ్య, వాయువ్య ప్రాంతాలలో మార్చిలో నెలవారీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. హిమాలయ ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉండకపోవచ్చని ఐఎండీ అంచనా వేసింది. దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉంది. బలహీనపడిని ఎల్‌నినో పరిస్థితులు మే వరకు కొనసాగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఎల్‌నినో కారణంగా సాధారణం కంటే ఎక్కువ వేడి ఉంటుంది కాబట్టి, ఈ ఏడాది సైతం ఎక్కువ ఎండలు ఉండవచ్చని తాము భావిస్తున్నట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మోహపాత్ర చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లనుంచి బయటకు రావొద్దని, అత్యవసరమై బయటకు వస్తే కనీస జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## మహా శివరాత్రి గోడపత్రిక ఆవిష్కరణ

### వేయి స్థంబాల గుడిలో ఎమ్మెల్యే నాయిని పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 7 నుంచి 11 వరకు వేయి స్థంబాల గుడిలో జరిగే శ్రీ రుద్రేశ్వర స్వామి మాహా శివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను శనివారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రుద్రేశ్వర స్వామి మాహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యరమంలో ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్, మాడిశెట్టి రాజ్ కుమార్, మాడి శెట్టి సతీష్, హనుమకొండ సీఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఓ సిటీ గ్రౌండ్‌లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 20వ డివిజన్ గుండేటి నరేంద్ర కుమార్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రిన్సిపల్స్, కాంగ్రెస్ నాయకులు తోట బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అల్లం బాలకిషోర్ రెడ్డి చేయూత



**వరంగల్ వాయిస్, పరకాల :** గీసుకొండ మండలం నంద నాయక్ తండాలో నిన్న అనారోగ్య కారణాలతో మరణించిన బాదావత్ కమలమ్మ కుటుంబాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరామర్శించి ధైర్యం చెప్పి రూ.5000 ఆర్థిక సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, సాయిలి ప్రభాకర్, మండల నాయకులు కుసం రమేష్, మాదాసి రాంబాబు, గ్రామ అధ్యక్షుడు నరేష్, నరసింహ, చెవుల నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఖిలా మైదానంలో క్రికెట్ పోటీలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ మైదానంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలను ఆడెపు ఓవర్సీస్ సీఈవో ఆడెపు మధుసూదన్ ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీల్లో మొదటి ప్రత్యర్థులుగా చింతల్, హనుమకొండ టీంల మధ్య ఆర్గనైజర్ యెస్ కె రెహబార్ కలిసి ఓవర్సీస్ సీఈవో ఆడెపు మధుసూదన్ పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు ఓవర్సీస్ ఉద్యోగులు అరవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఏర్పాట్లు చేయండి

### అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో ఈనెల 7నుంచి 11వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు , సాంస్కృతిక శాఖ, విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, కుడా, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయమై అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ మహాశివరాత్రి ని పురస్కరించుకొని లక్షలాది మంది భక్తులు ఆలయానికి దర్శనం కోసం వస్తారు కనుక, అందుకు అనుగుణంగా ఆలయంలో ఏర్పాట్లను చేయాలన్నారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పటిష్టమైన భారీకేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారిలో ట్రాఫిక్ ను మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా క్యూలైన్లు, లడ్డు ప్రసాదం, తాగునీరు, పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులనే ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అధికారులు పకడ్బందీ ప్రణాళికతో భక్తి భావంతో విధులు నిర్వర్తించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, డిఆర్ఓ వై.వి గణేష్, వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు అభిలాష్, విష్ణు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ చట్టాన్ని అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007ను అమలు చేసి వయోవృద్ధులకు అండగా నిలవాలని కోరుతూ పరకాల ఆర్డీఓ సత్యనారాయణకు వయవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు శనివారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మార్చి 4 సోమవారం జరిగే బయోవృద్ధుల అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరుతూ ప్రచురించిన కరపత్రాన్ని ఆర్డీఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రేపాల నరసింహా రాములు మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యల పట్ల వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆర్డీఓ పరిధిలో ట్రిబ్యునల్ ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అలాగే పరకాల సీఐని కలిసిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పరకాల స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా విధుల్లోకి చేరిన సీఐ రవిరాజును పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు రేపల్లె నరసింహారావు ,సంఘం గౌరవాధ్యక్షుడు బూసి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడెపాక సమ్మయ్య, ట్రెజరర్ సుధాకర్, ప్రచార కార్యదర్శి ఎస్ రామన్న, పోరండ్ల కైలాసం, బాణాల మొగిలి, టీ పౌల్, రేగూరి రాఘవరెడ్డి, పిట్ట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీరో విద్యుత్ బిల్లు అందజేత



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలో భాగంగా గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చిన సందర్భం పురస్కరించుకొని శనివారం ఎంపీడీవో శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ , రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ జీరో బిల్లులు అందజేశారు. వారి వెంట వైస్ ఎంపీపీ గుగ్గులోతు రంగమ్మ బిక్కు నాయక్, రఘునాథపల్లి మండలం ఎంపీటీసీ పేర్ని ఉష రవి కురుమ, గాదే మహేందర్ రెడ్డి, తోటకూరి రమేష్, కడారి రవి, కొలిపాక మల్లేష్, ఐఎన్ టీసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్, ఏ ఈ రాములు, ఏవో హనుమంత నాయక్, ఫోర్ మెన్ వీరాంజనేయులు, లైన్ మెన్ వెంకట్ రెడ్డి, జేఎల్ఎం జగదీష్ , చింతగింది సత్యనారాయణ, గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు ఎస్పీ

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్ కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై అదనపు ఎస్పీ పర్యవేక్షించారు. ఎగ్జామ్ జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, ఎలాంటి కాపీయింగ్ కు తావు లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నర్నా. 144 సెక్షన్ అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని ఆదేశించరు. ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లకు అనుమతి లేదని, విద్యార్థులు, సిబ్బంది, పరీక్షా నిర్వాహకులు సెల్ ఫోన్ తీసుకెళ్లవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ఈ పరీక్షా కేంద్రాల సందర్శనలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

### తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్..

**వరంగల్ వాయిస్, కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం తెలంగాణ గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్ష సజావుగా సాగేందుకు సిబ్బంది సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణ, కాటారం సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అభినయ్, ఏఎస్ఐ శివకుమార్, కళాశాలను సందర్శించి పరీక్షల జరుగుతున్న తీరును వారు పరిశీలించారు.



# అజాతశత్రువు శ్రీపాదరావు

## అధికారికంగా జయంతి వేడుకలు

**వరంగల్ వాయిస్, కాటారం:** పేద ప్రజల ఆశాజ్యోతి, అజాతశత్రువు మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కాటారం మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, పలిమల, మలహర్ మండలాలలో అన్ని ప్రభుత్వ అధికార కార్యాలయాలలో శ్రీపాదరావు 87వ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. సీట్లు, పండ్లు పంపిణీ చేసి ఆనందోత్సవాల మధ్య శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాటారం మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, పీసీసీ మహిళా సెల్ కార్యదర్శి ఆంగోతు సుగుణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీర్ ఖాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, ఎంపీటీసీలు ఉడుముల విజయ రెడ్డి, మహేషు రవీందర్ రావు, అజ్మీర



కృప ఓమ్ సింగ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గద్దె సమ్మిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీమల వెంకటస్వామి, కోఆప్షన్ నెంబర్ అజీజ్, మేరాజ్, మాజీ ఎంపీటీసీలు కోసరి భాస్కర్, మాజీ సర్పంచ్ అజ్మీరా రఘురాం, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కొట్టే ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ కార్యదర్శి కడారి విక్రమ్, మంత్రి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క ఉమా శంకర్, పసుల మొగిలి, కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మహేందర్, సుందిళ్ల ప్రభుదాస్, నాయకులు మంత్రి బాపు, కుమ్మరి రమేష్, చీర్ల మధుసూదన్, బీసుల నరసయ్య తదితరులు పాల్గొని శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కాటారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారికంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య సమక్షంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు.

## మల్హార్‌లో..



**వరంగల్ వాయిస్, మల్హార్:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ ,మంథని మాజీ ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీపాద రావు 87 వ జయంతి వేడుకలు శనివారం మండలంలో ఘనంగా జరిగాయి. శ్రీపాద రావు జయంతి వేడుకలను తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఇందులో భాగంగా మండలంలోని తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయం ,అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొయ్యూరు ప్రధాన చౌరస్తాలో ఉన్న శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి చింతలపల్లి మల్హాల్ రావు, జడ్పీటీసీ అయిత కోమల మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో శ్రీపాద రావు అజాత శత్రువు అని, రాష్ట్రానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి కుమార్, ఎంపీడీవో శ్యామ్ సుందర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడితెల రాజయ్య, వల్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాణి, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, శ్రీపాద రావు అభిమానులు పాల్గొన్నారు.

## వరంగల్ కలెక్టరేట్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మాజీ స్పీకర్ శ్రీపాద రావు చిత్రపటానికి అదనపు కలెక్టర్ సంధ్యారాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంథని ఎమ్మెల్యేగా, శాసనసభ స్పీకర్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి కోసం, కోల్ బెల్ట్ పారిశ్రామిక ప్రాంతంలో ఘననీయమైన అభివృద్ధి చేశారని ఆయన సేవలను స్మరించుకొన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఏఓ. శ్రీకాంత్, ఎలక్షన్ సూపర్ డెంట్ విశ్వనారాయణ, కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పీడీసీఎల్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్ , నక్కలగుట్ట కార్పొరేట్ కార్యాలయంలో నేడు శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను నిర్వహించారు . ముందుగా దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్రపటానికి సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ శాసన సభాపతి దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. నిన్నటి నుంచి గృహ జ్యోతి జీరో కరెంట్ బిల్ ఆమలులోనికి వచ్చిందని తెలిపారు . ఈ కార్యక్రమం18 జిల్లాల పరిధిలో సజావుగా కొనసాగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరూ వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడానికి ఆహర్నిశలు కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్లు సదర్ లాల్, మోహన్ రావు, సీవీవో బి.జనార్దన్, సీజియంలు మధుసూదన్ , కిషన్ , అశోక్, జీఎంలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు .

## నాలుగో బెటాలియన్‌లో..



**వరంగల్ వాయిస్, మామునూరు :** నాలుగో బెటాలియన్ ఆవరణలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ శ్రీపాద రావు స్పీకరుగా మృదుస్వభావంతో వ్యవహరించి అందరి మన్ననలు పొందారని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టనష్టాల లో పాలుపంచుకొని ప్రజానాయకుడిగా ఎదిగారని అన్నారు. స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన ఆయన జీవితం ఎందరికో ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఐలు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రన్న, రాజకుమార్, అశోక్, దయాశీల, అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద జయంతి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** మాజీ స్పీకర్, మంథని ప్రాంత అభివృద్ధి ప్రదాత దుద్దిళ్ల శ్రీపాద రావు 87వ జయంతి కార్యక్రమం భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నార. ఈ సందర్బంగా అయిత ప్రకాశ్ రెడ్డి మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి కారు చీకటిలో క్రాంతి కిరణం, పేదల గుడిసెల్లో ఉదయించిన సూర్యుడు, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి దుద్దిళ్ల శ్రీపాద రావు అని అన్నారు. శ్రీపాద రావు జయంతిని పురస్కరించించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చల్లురి మధు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, పిప్పల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగామలో..



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు శనివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివంగత మాజీ స్పీకర్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆయన చేసిన కృషి గురించి మాట్లాడారు. జిల్లా అధికారులు వినోద్ కుమార్, రోజా రాణి, ఏవో రవీందర్ శ్రీపాదరావు గురించి మాట్లాడుతూ ఆయన చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీవో కొమురయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి రవీందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, జీఎం ఇండస్ట్రీ రమేష్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్స్ రవీందర్, విక్రమ్, డీఎస్ఓ రోజారాణి, డీడబ్ల్యూఓ జయంతి, జిల్లా అధికారులు, వివిధ డిపార్ట్ మెంట్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కూరపాటి లింగన్న సంస్మరణ సభ రేపు సాయంత్రం 4 గంటలకు పద్మశాలి భవన్, చార్ బౌలి గిర్మాజిపేట వరంగల్ లో కామ్రేడ్ లింగన్న మిత్ర బృందం, ప్రింటింగ్ అండ్ బైండింగ్ యూనియన్ ఆధ్వర్యంలో జరుపుతన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి వైస్ చైర్మన్ డా. బండా ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.. అలాగే కాశిబుగ్గ కార్పొరేటర్స్ గుండేటి నరేందర్, ఓని భాస్కర్ స్వర్ణలత విచ్చేయుచున్నారు. ఆహ్వాన కరపత్రం పోచమ్మ మైదాన్ సెంటర్ లో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ గంగుల దయాకర్, గుండా చంద్రమౌళి, డా. కొంతం కృష్ణ, మాటేటి అశోక్, అకెన వెంకటేశ్వర్, పెరుమాండ్ల లక్ష్మణ్, గంజి సాంబయ్య, వెంగల సురేశ్, అమృత భిక్షపతి, జంగం సదానందం, బోప్పరాతి రమేశ్, నాగవెల్లి వెంకటస్వామి, వనం కిరణ్, కొంతం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాలపై కఠిన చర్యలు

## కలెక్టర్, ఎస్పీలు విచారించాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా జరుగుతున్న భూకబ్జాలు మళ్లీ రిపీట్ అయినా పేద వాళ్లకు అన్యాయం జరిగినా ఊరుకునేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులు పెట్టి జైల్లో పెట్టాలని జిల్లా రెవిన్యూ, పోలీస్ అధికారులను భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమార్కులకు కొమ్ము కాసి అప్పటి నాయకులు ఆశ్రయమిచ్చి పేదల కడుపు కొట్టేందుకు భూకబ్జాదారులను పెంచి పోషించారని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జిల్లా కేంద్రంలో గానీ, నియోజకవర్గంలోని గ్రామాల్లో గానీ భూకబ్జాలు, అరాచకాలు ఎవరూ చేసినా సహించేది లేదని స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా కొంతమంది ప్రత్యేకంగా ముఠాలను పెంచి పోషించారని, అలా పెంచి పోషించిన కబ్జాకోరులు మళ్లీ అరాచకాలకు పాల్పడి భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో విలువైన భూములను కబ్జా చేసేందుకు కొంతమంది దళారులు వివిధ రూపాల్లో ప్రయత్నం చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిపట్ల, వారి చర్యలపై తక్షణమే రెవెన్యూ, పోలీస్ అధికారులు దృష్టి సారించి పూర్తిస్థాయి నివేదికలు ఇచ్చి ప్రభుత్వ స్థలాలకు, నిరుపేదల స్థలాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ అధికారులపైన ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో భూకబ్జాలకు పాల్పడితే, అటువంటి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపవలసి వస్తుందని హెచ్చరించారు.

## పల్స్ పోలియోను వినియోగించుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రేపు ప్రభుత్వం నిర్వహించే పోలియో చుక్కల కార్యక్రమాన్ని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలు కలిగిన ప్రతి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి కోరారు. అలసత్వం వహించకుండా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఇదివరకు వేయించినా మళ్లీ వేయాలని, దగ్గు, జ్వరం లాంటివి ఉన్నా పోలియో చుక్కలు వేయించవచ్చని తెలిపారు. దగ్గరలోని కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని, ప్రయాణాల్లో ఉన్నా కూడా బస్టాండ్, రైల్వే స్టేషన్లలో కూడా పోలియో చుక్కల కేంద్రాలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ అనితా రెడ్డి పేర్కొన్నారు. పోలియోపై విజయం సాధించడానికి, పోలియో రహిత సమాజాన్ని స్థాపించడానికి చేయి చేయి కలుపుదాం.. సమిష్టి కృషితో అది సాధ్యమని అనితా రెడ్డి పిలుపునిచ్చారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్ లో రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిళి వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధనపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డితో పాటు పాల్గొన్నారు.

## ఘనంగా చిర్ర రామన్న గౌడ్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని లార్డ్ వృద్ధాశ్రమం లో ముచ్చర్ల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు చిర్ర రామన్న గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో కేకు కట్ చేసి అనంతరం వృద్ధులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ నాయకులు గడ్డం శివరాం, చల్లా జైపాల్, డబ్బా శ్రీను, చిర్ర రాజేందర్ గౌడ్, బొమ్మ నగేష్, చిర్ర అశోక్, నిర్వాహకులు మర్క నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోండి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కె.రాధాదేవి, యం.కృష్ణమూర్తి నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలోప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ "జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు ఈ నెల 16 శనివారం జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో, నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరం కేసులు, ట్రాఫిక్ ఈ-చలాన్ కేసులు, ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు హాజరయ్యేలా, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 410 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. వీటిలో ఇప్పటివరకు 410 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటిలో క్రిమినల్ - 291, ఎన్.ఐ.యాక్ట్ - 20, ఎం.ఎ.సి.టి. - 35, వివాహ సంబంధిత %--%10, అదర్ సివిల్ - 61, ల్యాండ్ అక్విజేషన్ కేసులు-06, ప్రీ- లిటిగేషన్ కేసులు - 2268 అని తెలిపారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను ఈనెల 2 నుంచి 16న సాయంత్రం 5.00గంటల లోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ-లోక్ అదాలత్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1204 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. వీటిలో ఇప్పటివరకు 1204 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటిలో క్రిమినల్ - 861, ఎన్.ఐ.యాక్ట్ - 84, ఎంఏసీటీ - 107, భూసేకరణ కేసులు-02, వివాహ సంబంధిత %--%07, అదర్ సివిల్ - 127, ప్రీ- లిటిగేషన్ బ్యాంకు కేసులు - 231 అని తెలిపారు. ఈ ప్రీ-లోక్ అదాలత్ లో ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రీ-లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కోసమైనను న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవచ్చని తెలియజేశారు. ఈ కేసులను పరిష్కరించడానికి గాను వరంగల్ జిల్లాలో-8 బెంచీలను, హనుమకొండ జిల్లాలో-9 బెంచీలను, నర్సంపేట మండల కోర్టులో-1 పరకాల మండల కోర్టులో-1 బెంచీలను ఏర్పాటు చేశామని తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు శనివారం హనుమకొండ కాంగ్రెస్ భవన్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోడిపాక గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు, 5వ డివిజన్ అధ్యక్షుడు రెవెల్లి రాకేష్, 7వ డివిజన్ అధ్యక్షుడు షేక్ హసన్, 9వ డివిజన్ అధ్యక్షుడు సాంబరాజు హర్షవర్ధన్, 10వ డివిజన్ అధ్యక్షుడు బక్కి అఖిల్, 49వ డివిజన్ అధ్యక్షుడు దున్నపోతుల ప్రశాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెనాల సదానందం, యాదగిరి, హాఫీజ్, పశ్చిమ యువజన కాంగ్రెస్ నాయకులు కుమార్, హరీష్, అబ్దుల్లా, కార్తీక్, సాగర్, రిజ్వాన్, నవీన్, పవన్, ప్రకాష్, సాయి, గోకుల్, సన్నీ, రాహుల్, రోహిత్, క్రాంతి, రాకేష్, పున్నం, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌గా వెంకట్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ)గా ఎ. వెంకట్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట నుంచి బదిలీపై హనుమకొండ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అడిషనల్ కలెక్టర్ గా పని చేసిన మహేందర్ జీ బదిలీపై ములుగు జిల్లాకు వెళ్లారు. అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డికి రెవెన్యూ, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడిగడ్డ, రంగారెడ్డి కాదు విశ్వవిద్యాలయాలకు రండి

## పీడీఎస్ యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ ఎస్ డీఎల్సీఈ జాఫర్ నిజాం సెమినార్ హాల్ లో పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు గణేష్ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో విద్యారంగ మొత్తం కూడా నిర్వీర్యం చేయబడుతుందన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం కూడా గాలికి వదిలేసిందని ప్రధానంగా విశ్వవిద్యాలయంలో కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. విశ్వవిద్యాలయాలే ఉద్యమ కేంద్రాలుగా ఉండి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసిన ఘనత గత పాలకులదైతే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా కేటాయించకపోవడాన్ని చూస్తే అదే బాటలో ప్రయాణిస్తున్నట్లు ఉందని అన్నారు. రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు నిదర్శనమైన విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు లేక నిర్వీర్యం అయ్యే స్థితిలో ఉన్నాయని అన్నారు. నేడు విశ్వవిద్యాలయాలలో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 85శాతం ఖాళీలు ఉన్న విశ్వవిద్యాలయంలో విద్యార్థుల భవిష్యత్తుకు ఎలా దారి చూపుతాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మేడిగడ్డ రంగారెడ్డి తో పాటు విశ్వవిద్యాలయాలను కూడా సందర్శించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రంజిత్ కుమార్, మర్రి మహేష్, ఉడుత గణేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ప్రణాళిక పునర్ ఉచ్ఛరణతో పరీక్షల్లో విజయం

## జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల అశోక్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు ప్రవర్తనలతో ఉన్న సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చని జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల అశోక్ అన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక - పునస్ఫురణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని,విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలని డాక్టర్ అశోక్ పరికిపండ్ల కోరారు. శని వారం కాశిబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేంద్ర నగర్ (గుడిబడి) స్కూల్ లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ అధ్యక్షతన, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జరిగిన ప్రేరణ కార్యక్రమంలో డా అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినంద నియమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కోసం, పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ ల సంఘం సహకారంతో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141లలో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు, చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. తాత్కాలికమైన సమస్యల వల్ల శాశ్వతమైన జీవితానికి చరమాంకం పాడవద్దని, ఆత్మహత్యలకు చేరువకావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అజయ్ బాబు, యాకూబ్ పాషా, సంపత్, సౌకతలి, శ్రీవాణి, సునీత దేవి, సరోజినీ దేవిలతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ గారిచే ఈ రోజు కలెక్టర్ కార్యాలయంలో జరిగింది ఈసందర్భంగా TBCUS మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం కలెక్టర్ గారికి పుష్పగుచ్ఛం అందించి శాలువా తో సత్కరించడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దొంతోజుఓంకార్ కార్యవర్గ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ క్రిమిలేయరు ను వెంటనే రద్దు చేయాలని BC ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు వీటిసాదనకోసం BC ఉద్యోగులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని బావి తరాల భవిష్యత్తు కోసం ఏకమై సంఘటిత శక్తి గా ఎదగాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీను, జిల్లా బాధ్యులు స్వప్న, GHM సునిత, ఉల్లి విద్యాసాగర్ , శివ ప్రసాద్, రాజేందర్, చీకటి నాగరాజు, మహబూబాబాద్ మండల అధ్యక్షుడు రఫిక్, ప్రధాన కార్యదర్శి కుమార్, మహిళా కన్వీనర్ మంజు భార్గవి, కురవి మండల ప్రధాన కార్యదర్శి మహిపాల్, ప్రభావతి, అశోక్ పాల్గొన్నారు

## టోల్ గేట్ బిల్డింగ్ పై నుంచి పడి ఒకరి మృతి

### మృతిపై పలు అనుమానాలు



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా జవహర్ నగర్ గ్రామ సమీపంలో ఉన్న టోల్ గేట్ బిల్డింగ్ పై నుంచి పడి అందులో పని చేస్తున్న వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన సంఘ కమలాకర్ (28) ఇతను టోల్ గేట్ లో కొన్ని రోజులుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి దాదాపు ఒంటి గంట సమయంలో కింద ఉన్నవారు డ్యూటీ టైం అయిందని పిలవడంతో తొందర తొందరగా రావడం వల్ల ఆ బిల్డింగ్ పై నుంచి పడిపోయినట్లు సిబ్బంది చెప్పారు. అతడిని ములుగు ఏరియా హాస్పిటల్ కి తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో హనుమకొండ అజార హాస్పిటల్ కు తరలించగ మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తిరిగి మృతదేహాన్ని ములుగు ఏరియా హాస్పిటల్ కు తీసుకువచ్చారు. కానీ, అతడి మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన దరఖాస్తు మేరకు వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ నుంచి బీజేపీకి పది ఎంపీ సీట్లు

## బీజేపీ నేత ఈటల రాజేందర్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ నినాదంతో బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం రాత్రి తొర్రూరు పట్టణానికి చేరుకుంది. ఈసందర్భంగా తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక శక్తిస్థల్ (వేణు గోపాల స్వామి మైదానం)లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభలో మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ మూడోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని దేశమంతా కోరుకుంటున్నారని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, హామీల అమలు చేయకపోతే కేసీఆర్ కు ఏ గతి పట్టిందో అదే దుర్గతి రేవంత్ రెడ్డికి పడుతుందని తెలిపారు. తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పదికి పైగా సీట్లు గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ప్రకాశ్ రెడ్డి, మానుకోట, జనగామ జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్ రావు, ఆరుట్ల ధశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాం చందర్ రావు, కేవీఎల్ఎన్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రాష్ట్ర, జిల్లా నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ధర్మారపు వెంకన్న,కొ లుపుల శంకర్, రంగు రాములు, మహేందర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్, అలిసేరి రవిబాబు, రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, సోమన్న, సురేష్, రవి, ఉపేందర్, సుధాకర్, సంపత్, యాకయ్య, రాజేష్, నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ డివిజన్‌లో ఎమ్మెల్యే నాయిని పర్యటన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డ, యాదవ్ నగర్ లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి శనివారం పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పెద్దమ్మ గడ్డలో పర్యటించి డ్రైనేజ్, రోడ్లు, నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు ఒక మినీ అంబేద్కర్ హాల్ ను కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి అతి త్వరలో మినీ అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మిస్తామని హామీనివ్వడం జరిగింది. రాబోయేది ఎండాకాలం త్రాగు నీటి సమస్య పై ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులని ఆదేశించారు. అదేవిధంగా యాదవ్ నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి 50 లక్షల నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. యాదవ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో డివిజన్ అధ్యక్షుడు బి. శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యాదవ సంఘం అధ్యక్షుడు రఘు, సుభాష్, రాజేష్ కలిసి ఏం.ఎల్.ఏ. కి యాదవ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ హనుమకొండ రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బి.కుమార్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, డివిజన్ యూత్ అధ్యక్షుడు సృజన్ కుమార్, కొంటె సుకన్య, జ్యోతి బసు నగర్ విజయ, ఇనుముల జయంత్, ఇనుముల శోభన్ బాబు, సతీష్, రాహుల్, రాజు, బొల్లం రవి, తీగల సుదాన్, సుకుమార్, మేకల ఆనంద్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రురు మున్సిపాలిటీ 1వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత గృహజ్యోతి విద్యుత్ పథకాన్నిఅధికారులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం తక్కువ సమయంలోనే ప్రజలకు ఉపయోగపడే పథకాలను అవిష్కరిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తామని, ఎన్ని అడ్డంకులు ఎదురైన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు

## పల్స్ పోలియో బ్యానర్లు, పోస్టర్ల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం పల్స్ పోలియో బ్యానర్లు, పోస్టర్లను అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ద శుక్లా, ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. రేపు 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరు పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివ రావు, జిల్లా ఇంచార్జి ఇమ్మునైజషన్ అధికారి డాక్టర్. వాణి శ్రీ, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ అనిశెట్టి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కలియుగం పట్టణంలో... కొత్త తరం మూవీ





నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా 'కలియుగం పట్టణంలో' అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుంటున్నారు. మార్చి 22న రాబోతోన్న ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ఇక ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఆ నలుగురు సినిమాలో అప్పడాలు అమ్మి పెట్టడంలో నా గురువుగా ఆరేళ్ల వయసులోనే విశ్వ కార్తికేయ నాతో పాటు నటించాడని.. ఇప్పుడు హీరోగా నటించాడన్నారు. కొత్త పాయింట్‌తో ఈ చిత్రం రాబోతోందని అర్థం అవుతోందని.. కలియుగం పట్టణంలో అనే టైటిలే చాలా వినూత్నంగా ఉందన్నారు. మార్చి 22న ఈ చిత్రం రాబోతోందని.. ఈ సినిమాను పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. డైరెక్టర్ త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ.. 'కలియుగం పట్టణంలో టీజర్ నాకు చూపించారు. నాకు చాలా నచ్చింది. ఏదో చిన్న సినిమాలా అనుకున్నా.. కానీ హై స్టాండర్డ్‌లా అనిపించింది.విశ్వ కార్తికేయ, ఆయుషి జంట చక్కగా ఉంది. ఈ చిత్రం పెద్ద హిట్ ఇవ్వాలి. దర్శక నిర్మాతలకు మంచి పేరు రావాలి.' అని అన్నారు. డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా కలియుగం పట్టణంలో సినిమాను ఆశీర్వదించడానికి వచ్చిన మీడియాకు థాంక్స్. నా సినిమా టీంకు థాంక్స్. మిగతా విషయాలన్నీ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడతాను' అని అన్నారు.





## శ్రీవిష్ణు కొత్త చిత్రం స్వాగ్

రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ హిట్లు కొట్టే టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు తన 40వ పుట్టినరోజు నేడు ఈ సందర్భంగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు . శ్రీ విష్ణు ప్రస్తుతం ఓ భీమ్ బుష్ అంటూ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా లైన్‌లో ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా శ్రీ విష్ణు తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నాడు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాకు స్వాగ్ అనే టైటిల్‌ను అనౌన్స్ చేసినట్లు చిత్ర యూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా టైటిల్ అనౌన్స్మెంట్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా శ్వాగణిక వంశానికి స్వాగతం అంటూ గ్లింప్స్ ను షేర్ చేశారు. ఈ సినిమా చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ అని మేకర్స్ అనౌన్స్ చేశారు. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఇక ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్‌లో వచ్చిన 'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ వీరు కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటోన్న ఈ ప్రొడక్షన్ నెం 32 చిత్రానికి 'స్వాగ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ.. స్టోరీ ఆఫ్ ది టైటిల్ 'స్వాగ్' వీడియోను మేకర్స్ విడుదల చేశారు.






## విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. త్వరలోనే టీజర్ రానుంది అంటూ ఎక్స్‌లో రాసుకోచ్చాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్. విజయ్ దేవరకొండ మరోవైపు జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో కూడా నటించనున్నాడు పోలీస్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.




# గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్**

**ఘనంగా ప్రారంభమైన తపాల ఉద్యోగుల జాతీయ మహాసభలు**

**దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు**

**వరంగల్ వాయిస్, కాజీపేట :** అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం 12వ ద్వైవార్షిక జాతీయ మహాసభలు శనివారం కాజీపేట ఫాతీమానగర్‌లోని బాల వికాసలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభల ప్రారంభోత్సవానికి తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌వీ మహాదేవయ్య సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభల ప్రారంభోపన్యాసం చేశారు. దేశం నలమూలల నుంచి తరలివచ్చిన సుమారు 2వేల మంది ప్రతినిధులను ఉద్దేశించి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ దేశంలోనే గ్రామీణ తపాలా ఉద్యోగుల సేవలు అత్యంత విలువైనవని అన్నారు. నేడు ఆ ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీఎస్‌లకు మెడికల్, ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం, సీనియారిటీ ఇంక్రిమెంట్లు, ప్రమాద బీమా సౌకర్యం లేక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వర్తింపజేయాలన్నారు. దశాబ్దాలుగా జీడీఎస్‌లు వెట్టిచాకిరీకి లోనవుతూ కనీస వేతనం, కనీస సౌకర్యాలు లేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, కానీ, కరుణతో వారి సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కమలేష్‌చంద్ర కమిటీ సిపార్సులను అమలు చేసి, జీడీఎస్‌ల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌వీ మహాదేవయ్య మాట్లాడుతూ తమ సమస్యల పట్ల ప్రజాప్రతినిధులు గొంతు విప్పాలని కోరారు. ఈ మహాసభలకు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న కర్ర యాదవరెడ్డి జీడీఎస్‌ల పక్షాన నిలిచి, సంఘీభావం తెలుపుతూ పోరాటంలో భాగస్వాములవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 3, 4వ తేదీల్లోనూ మహాసభల్లో అనేక అంశాలపై చర్చ జరుగుతుందని, ఆదివారం కాజీపేట నుంచి బాల వికాస వరకు ప్రతినిధులతో భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వానసంఘం వైస్ ప్రెసిడెంట్ కాయిత ఇంద్రసేనారెడ్డి, ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ దారం జనార్దన్, ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు, కోశాధికారి మర్రి కొమురారెడ్డి, జయరాజ్, వరంగల్ వాయిస్ దినపత్రిక ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, ప్రముఖ గాయకుడు ఇమ్మానుయెల్ కళాబృందం తదితరులు పాల్గొన్నారు.








# హరిత హొటల్లో అగ్ని ప్రమాదం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని హరిత హొటల్లో శనివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కిచెన్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగడంతో హొటల్ ఉద్యోగులు భయంభ్రాంతులకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటన స్థలాన్ని చేరుకొని మంటలను ఆర్పి వేసి పెను ప్రమాదాన్ని తప్పించారు.

# సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు.ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, అక్కెల్లి పవన్ కళ్యాణ్, మంద ప్రవీణ్, బోయిని నగేష్, సురేష్, మనోజ్, అరుణ్ కుమార్, సిలువేరు సురేష్, విష్ణు, సంధ్య, భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలి

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో రానున్న పార్లమెంట్ ఎన్నికల విధులపై సంబంధిత జిల్లా నోడల్ అధికారులకు అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల విధులపై భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విడుదల చేసిందని నోడల్ అధికారులకు పంపడం జరిగిందన్నారు. పోలింగ్ విధులకు కావలసిన సిబ్బంది వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు. ఎన్నికల శిక్షణా తరగతులు నిర్వహించేందుకు జిల్లాలో 12 మంది మాస్టర్ ట్రైనర్లు ఉన్నారని మహబూబాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి మరిపెడలోని మోడల్ స్కూల్లో ఎన్నికల శిక్షణ తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసు కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించిన నిర్వహణ తేదీలలో పాల్గొనని సిబ్బందికి కూడా తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జడ్పీ సీఈవో రమాదేవి, డీఆర్డీఓ పురుషోత్తం, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికలు విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల భూసేకరణ పనులు వేగవంతంగా చేయాలి

**కలెక్టర్ పి ప్రావీణ్య**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ,ఇరిగేషన్, రైల్వే, జాతీయ రహదారి అధికారులతో భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు ఎన్ హెచ్ 163 వరంగల్ నుంచి ఖమ్మం, అలాగే కాజీపేట నుంచి విజయవాడ మధ్యన థర్డ్ లైన్ నిర్మాణానికి భూసేకరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ల్యాండ్ ఆక్విజేషన్ పెండింగ్ పనులు అన్నీ త్వరితగతిన పూర్తి కావాలని, పురోగతిపై వారంలోగా సమీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో కృష్ణావేణి, కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ లు సాల్మన్, ఆంజనేయులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా విడుదల

**తెలంగాణలో 9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన**

**ముగ్గురి సిట్టింగ్‌లకు అవకాశం**

**వరంగల్ వాయిస్, ఢిల్లీ :** బీజేపీ అధిష్ఠానం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే తమ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను శనివారం రాత్రి ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ ప్రధాన కార్యదర్శి జాబితాను ఢిల్లీలో విలేకరుల సమావేశంలో తొలి జాబితాను ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లలో గెలుపే లక్ష్యంగా పని చేయనున్నట్లు వినోద్ తావ్‌డే పేర్కొన్నారు. 195 లోక్‌సభ స్థానాలకు తొలి జాబితా ప్రకటించిన బీజేపీ.. ఇందులో తెలంగాణ నుంచి 9 మందికి అవకాశం కల్పించింది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు అవకాశం కల్పించింది. మల్కాజ్‌గిరి నుంచి ఈటల రాజేందర్, హైదరాబాద్ మాధవీలత, భువనగిరి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ భరత్ ప్రసాద్, జహీరాబాద్ బీబీ పాటిల్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అవకాశం కల్పించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com